ప్రజాశక్తి
గురువారం 5 జూన్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





అభివృద్ధికి పెద్దపీట : ఇంటూరి

కందుకూరు : పట్టణంలో నీటి సరఫరా కోసం అమృత్ 2.0 పథకం కింద 40 కోట్లతో తాగు నీటి సరఫరా కు ప్రణాళికలు సిద్ధం చేశామని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.బుధవారం ఎంఎల్ఎ ఇంటూరి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రూ. 20 కోట్లతో మురుగు నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు.2. కోట్ల నిధులతో రైతుల పంట పొలాలకు నీరు అందించే కాలువలను బాగు చేశామన్నారు.1.37 కోట్లతో రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలను అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వానికి ఏడాదైన సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకొని ఎంఎల్ఎను సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జగిరగ నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం టిడిపి నాయకులు చికికెల వెంకటేశ్వర్లు ,ఉన్నం వీరాస్వామి ,ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు ఉన్నారు.



ప్రజలకు బాబు వెన్నుపోటు..!



నెల్లూరులో..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

చంద్రబాబునాయుడు ఎన్నికల కోసం ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి వెన్నుపోటు పొడిచారని ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం వైసిపి నెల్లూరు నగరంలో వెన్నుపోటు దినం పేరుతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. నగరం నలుమూలల నుంచి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. నెల్లూరు నగరంలో వేలాదిగా తరలి వచ్చిన వైసిపి కార్యకర్తలు విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టరేట్ వద్దకు చేరుకొని వైసిపి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకే వెంకట రెడ్డి ,వైసిపి నాయకులతో కలిసి కలెక్టరేట్‌లోని ఎఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా

వైసిపి భారీ నిరసన కార్యక్రమం

చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎడాది కిందట కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు.. ప్రజలకు అబద్ధపు హామీలు గుప్పించి.. వారం దరిని మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా.. ప్రభుత్వం ఇంటి పన్నులు, కరెంటు చార్జీలు, పెంచుతూ నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ కందుకూరు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఓవీ రోడ్డులో వైసిపి శ్రేణష్టులు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినదిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మించి నట్టేట ముంచారన్నారు. హామీలను అమలు చేయకుండా అబద్దాలతో పబ్బం గడుపుతున్నారన్నారు. తొలుతు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, దళిత రాజకీయ దురంధరులు డాక్టర్ బాబు జగజీవన్ రావ్, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సబ్ కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు.

నెల్లూరు రూరల్ :సిఎం చంద్రబాబు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైసిపి రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఉదయం నెల్లూరు వైఎస్‌ఆర్‌సిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా నగరంలోని రైల్వే ఫీడర్స్ రోడ్ లోని వెటర్నరీ హాస్పిటల్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఆర్డిఓ కి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు.

రాపూరు : రాపూరు పట్టణంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహించారు.వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ఏడాది ప్రజలను వంచనకుగురి చేసిందని విమర్శించారు.



కందుకూరులో బుర్రా మదుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



జులై 1న బుచ్చిరెడ్డిపాళెంలో ఆటో కార్మిక సంఘం జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు : జూలై 1న బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతంలో జిల్లా ఆటో కార్మిక సంఘం 6 వ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోలంక్ల సురేష్ తెలిపారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈ మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులుటి.వి.వి. ప్రసాద్ , జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారుబోయిన రాజా, జిల్లా కమిటీ సభ్యులు పి మురళి,లవన్ హరి,మనోహర్, సురేష్, విజయ్ ఆవిష్కరించారు.

డిఎస్‌సి పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లు

6 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు - 8 కేంద్రాలు.. 31, 221మంది అభ్యర్థులు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో మెగా డిఎస్‌సి- 2025 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్‌రావు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌ఒ చాంబర్‌లో డిఎస్‌సి పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 8 పరీక్ష కేంద్రాల్లో 31, 221మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులను డిఆర్‌ఒ సూచించారు. వైద్యశిబిరాలను ఏర్పాటుచేయాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. విద్యు పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని డిఆర్‌ఓ సూచించారు. సమావేశంలో విద్యుత్, మెడికల్, పోలీసు, ఆర్టీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న డిఆఒ

నాయకులు.. కార్యకర్తలకు అండగా నిలుస్తాం..

వెన్నుపోటుదారులకు 2024లోనే ప్రజలు బుద్ధి చెప్పారు.. - ఆత్మీయ సమావేశంలో ఎంపి 'వేమిరెడ్డి'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ప్రతినాయకుడు, కార్యకర్తలకు అండగా నిలుస్తామని.. ప్రజలకు సేవ చేయకపోతే వెనుకబడిపోతామని, నిత్యం సేవ చేయడమే మన బాధ్యత అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజలు వారి ఓటుతో తమకు గెలుపును అందించి ఇక్కడి దాకా తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రూరల్ నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న నేతలకు నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టీ రామారావు విగ్రహానికి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కష్టపని పనిచేసిన కూటమి నాయకులను, కార్యకర్తలను మరొకసారి కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. గతేడాది ఇదే రోజు ప్రజలు రికార్డు స్థాయిలో తీర్పు ఇచ్చారన్నారు. తాను ఎంపీగా, శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యామన్నారు. ప్రజలకు చేయాల్సిన మంచిపై నిరంతరం పని చేస్తున్నామన్నారు. ప్రజలకు సేవ చేయాలని, లేదంటే రాజకీయాల్లో వెనుకబడి పోతామన్నారు. రాజకీయం కూడా ఒక పోరాటలాంటిదని, నిత్యం నేర్చుకోకపోతే మనుగడ కష్టమన్నారు. గత ప్రభుత్వం కూటమి నాయకులను, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. ప్రస్తుతం ప్రజలకు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలన అందుతోందన్నారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి పని చేస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, రాష్ట్రాన్ని తొలి స్థానంలో నిలిపేందుకు కషి చేస్తున్నారన్నారు. బిజెపి నాయకులు ఈశ్వర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

'సోమన'కు 'సోమిరెడ్డి' పరామర్శ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం వరిగొండ గ్రామంలోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చై ర్మన్ సోమన శ్రీనివాసులు రెడ్డి సతీమణి సోమన సుచి త్ర అనారోగ్యంతో ఇటీవల మతి చెందిన విషయం తె లిసిందే. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ చంద్రమోహన్ రెడ్డి బుధవారం సోమన శ్రీనివాసులు రెడ్డిని పరామర్శించా రు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సుచిత్ర మ తి పట్ల తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. సుచిత్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాసులు రెడ్డిని పరా మర్శించిన వారిలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రం గారెడ్డి, టీపీ గూడూరు సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివా సులు రెడ్డి (చినబాబి రెడ్డి), దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కో డూరు కమలాకర్ రెడ్డి, కార్పొరేటర్ వేలూరు మహేష్, మాజీ కార్పొరేటర్ స్వర్ణా వెంకయ్యఉన్నారు.

విద్యార్థులకు నగదు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న 9 మంది వికలాంగ విద్యార్థులకు ప్రధానమంత్రి యోజన పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి రూ. 3 వేల చొప్పున 27,000 ఎంఇఒ గోవర్ధన్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సి డబ్ల్యూ ఎస్ఎన్ ట్రాన్స్పోర్ట్ ఎస్కార్ట్ అలవెన్స్ పథకం కింద మంజూరైన నగదు లబ్ధిదారులకు అందజేశారు. దివ్యాంగు విద్యార్థుల తల్లిదండ్రులతోటి ఐ ఐ ఆర్టీలు శరత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నేడు పర్యావరణ దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు ఉదయం 7.00 లకు వి.ఆర్ విద్యాసంస్థల గ్రౌండ్స్ నుంచి ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానం వరకు రాష్ట్ర పొల్యుషన్ కంట్రోల్ బోర్డు, నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టనున్నట్లు కమిషనర్ నందన్ తెలిపారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నెల్లూరు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అశోక్ కుమార్, నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, సూపరింటెండెంట్ సులోచన ఉన్నారు.

పటిష్టంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వ్యాపార, వాణిజ్యాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ ల రెన్యువల్ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా చేపట్టాలని కమిషనర్ వై.ఓ నందన్ సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో నాట్ ట్రేస్డ్, డబల్ ఎంట్రీ, పర్మినెంట్లీ క్లోజ్డ్ ట్రేడ్లను గుర్తించి శానిటేషన్ కార్యదర్శి డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు.

జిఒ 64 ప్రతులు అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాతకు జిఒ నెంబర్ 64 ప్రతులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ సర్వీస్, వెల్ఫేర్ అసోసియేషన్ అమరావతి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుధాకర్ రావు జిల్లా నాయకులు అందజేశారు.స్టేట్ జాయింట్ సెక్రెటరీ సునీత, జిల్లా నాయకులు ఆరోగ్య మేరీ, అశోక్, ఉమర్, రమేష్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :క్షయ వ్యాధి నిర్మూలనకు ఇంటెన్స్ ఫైడ్ టీబీ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమం జూన్ నెల 2 నుంచి ప్రారంభమైందని, దానిలో హై రిస్క్ ప్రజలను గుర్తించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి తగిన చికిత్స అందజేయాలని అడిషినల్ డిఎంహెచ్ఓ డాక్టరు ఖాదర్‌వలి పేర్కొన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమావేశ మందిరంలో అడిషనల్ డి .ఎం. హెచ్. ఓ ,ఎస్ కె. ఖాదర్ వలి, జిల్లా మలేరియా అధికారి ఇ. హుసేనమ్మ ఆధ్వర్యంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ. హుసేనమ్మ, సహాయ మలేరియా అధికారి వి. నాగార్జున రావు మాట్లాడారు. ఎలేరియా ఆఫీస్ సిబ్బంది,జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

రూ. 6.20 లక్షల సిఎం సహాయ నిధి చెక్కును ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం అందజేశారు. కందుకూరు పట్టణ టిడిపి కార్యాలయంలో ఉలవపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన రాయని మాల్యాద్రికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.6,20,000 చెక్కును ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదా రునికి అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు జాదుల రవి, చలపతిరావు, దేవండ్ల శివకుమార్ పాల్గొన్నారు.



నేడు వనమహోత్సవం

నెల్లూరు : నేడు జరిగే వనమహోత్స్వ విజయ వంతం చేయాలనికలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పిలుపు నిచ్చారు. జిల్లావ్యాప్తంగా 5 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. బుధవారం ఉదయం ఈనెల 5వ తేదీ జరిగే వనమహూత్సవ కార్యక్రమ నిర్వహణపై జిల్లాస్థాయి అధికారులు, కమిషనర్లు, ఎంపిడివోలతో కలెక్టరు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు.

ప్రజలపై భారాలు సరికాదు : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలపై అధనపు భారాలు మోపడమే ధ్యేయంగా పెట్టుకొని పాలన సాగిస్తుందని, అందుకు ఉదాహరణ ఇంటి పన్నులు పెంపు, విద్యుత్తు స్మార్టు మీటర్లు ఏర్పాటు వంటి చర్యలకు పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రధమ వార్షికోత్సవ కానుకగా పట్టణ ప్రజలపై అదనపు భారాలు మోపుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అండర్ అసిస్‌మెంట్ పేరుతో అన్ని ఇళ్లకు, భవనాలకు కొలతలు కొలిచి ఇంటి పన్నులు దాదాపుగా 20 శాతం పెంపుదల చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు రకరకాల పేర్లతో పెంచి ప్రజలపై అధనపు భారాలు మోపినప్పటికీ అంతటితో ఆగకుండా అదాని కంపెనీకి చెందిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించి ప్రీపెయిడ్ పీక్ అవర్స్ లో అదనపు చార్జీల పేరుతో భారాలు వేసేందుకు ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. జిల్లాలో స్మార్టు మీటర్లు బిగించేందుకు సుమారుగా 13లక్షల మీటర్లను సిద్ధం చేసినట్లు తెలుస్తుందన్నారు. ఈ మీటర్లు బిగించిన నెల తరువాత విద్యుత్ బిల్లును పరిశీలిస్తే స్మార్టుమీటరు ఖర్చును సైతం వినియో గదారుడిపై మోపుతుందని అర్థమవుతుం దన్నారు. ఈ విధంగా భారాలు మోపడాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇంకా సింహపురి పౌర సమాఖ్య నగర కార్యదర్శి అత్తిమూరు శ్రీనివాసులు మాట్లాడారు. సిపిఎం జిల్లా సెక్రటేరియేట్ సభ్యులు కతారి అజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కె.పెంచల నరసయ్య,నగర సెక్రటేరియేట్ సభ్యులు పి.సూర్యనారాయణ, ఆఫీస్ కార్యదర్శి పి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎలక్ట్రానిక్ పద్ధతిలో
పింఛన్ మంజూరు పత్రాలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే ఎలక్ట్రానిక్ పద్ధతిలో పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తామని రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ తెలిపారు. బుధవారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రం లో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక అదాలత్ నిర్వహించారు. 55 మందికి పెన్షన్ మంజూరు పత్రాలను, 15 మందికి జి పి ఎఫ్ ఆథరైజేషన్ లేఖలను నేరుగా అందజేశారు. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ మాట్లాడారు. ఇంకా రాష్ట్ర ట్రెజరీ శాఖ డైరెక్టర్ మోహన్ రావు, .డిఆర్వో ఉదయ భాస్కర్ మాట్లాడారు. డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కిషోర్ రెడ్డి, వారి కార్యాలయ అధికారులు విజయ్ కుమార్, భవాని ప్రసాద్, సునీత ఉన్నారు.

వైసిపి దొంగల పార్టీ : సోమిరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :వైసిపి మొత్తం దొంగల పార్టీగా మారిపోయిందని, ఏడాదికి కిందట ఇదే రోజు రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చిందని, సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు రైల్వే కోర్టుకు హజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం కుమారుడిగా రూ.43 వేల కోట్లు దోచేసిన వ్యక్తి దేశంలోనే కాదు...ప్రపంచంలోనే జగన్ రెడ్డి తప్ప మరొకరు ఉండరేమో అన్నారు. కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేదం మందు విషయంలో బనా యించిన అక్రమ కేసుకు సంబంధించి కోర్టుకు హాజరైనట్లు తెలిపారు.వెన్నుపోటు అనే పేరు ఎత్తే అర్హతే జగన్మోహన్ రెడ్డి లేదన్నారు.



అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మండలం మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద ఆర్‌బిఐ డిపాజిటర్ ఎడ్యుకేషనల్ అవేర్నెస్ పాండ్ సహకారంతో కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా విలేజ్ లెవెల్ మీటింగ్ కళాజాత కార్యక్రమం బుధవారం జరిగింది. సిఎఫ్‌యల్ కౌన్సిలర్స్ అనిల్, మీరా మొహిద్దిన్,. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రావూరి మహేంద్ర మాట్లాడారు. సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

పిపిసిలో కమిషనర్ నందన్

డ్రెయినేజీ సమస్య పరిష్కరిస్తానని హామీ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలను మున్సిపల్ కమిషనర్ ఓబులేస్ నందన్ సందర్శించారు. బుధవారం ఆయన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న డ్రైనేజ్ సమ స్యను పరిశీలించేందకు అక్కడకు వెళ్లారు. ప్రజలకు సేవలందిస్తున్న పిపిసిలో చుట్టుపక్కల డ్రైనేజ్ పూడిపోయి దుర్వాసన తోపాటు, దోమలు, పురుగులు ఉన్న విషయాన్ని ఆయన పరిశీలిం చారు. డ్రైనేజ్‌ను ఆక్రమించి కొందరు నీరు వెళ్లకుండా చేశారనే విషయం స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తామని ఆసుపత్రి వైద్యులకు నందన్‌హామీ ఇచ్చారు. చుట్టుపక్కల రోడ్లునిర్మాణం జరిగిందని, ఆసుపత్రి వద్ద రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో వర్షకాలంలో నీరుచేరి ఇబ్బందులు పడుతున్నామని ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారాయణ తమ దృష్టికి తీసుకొచ్చారని, తప్పకుండా రోడ్డు నిర్మాణం చేపడుతామని తెలిపారు. తొలుతు ఆయన ఆసుపత్రిలోని ఏమర్జీనీ, ఐసియు, ల్యాబ్‌లు, నర్సింగ కాలేజ్, తదితర విభాగాలను ఆయన సందర్శించారు. ఆసుపత్రి చేపడుతోన్న వైద్య సేవల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ డాక్టర్లు ఎం. వి రమణయ్య, డాక్టర్ రమేష్‌బాబు , డాక్టర్ అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలందరూ విధిగా బీమా చేయించుకోవాలని ఎపిఒ దయాసాగర్ సూచించారు. బుధవారం మండలంలోని నేకునాపురంలో జరిగే ఉపాధి పథకం పనులను ఎపిఒ పరిశీలించారు.ఎండలు అధికంగా ఉన్న దష్ట్యా పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.నేకునాంపురం ఉపాధి సిబ్బంది ఓగూరు మాల్యాద్రి, కూలీలు ఉన్నారు.

సర్వే యాప్‌లో తప్పులను సరిదిద్దాలి : సిఐటియు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :సాధికార సర్వే యాప్‌లో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగిగా, నెల జీతం 12000 అని తప్పుగా నమోదు చేశారని, వెంటనే వాటిని తొలగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ల యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ, వార్డు సచివాలయ రాష్ట్ర డైరెక్టర్ ఎం శివప్రసాద్‌కు విజయవాడ నిర్మల్ భవన్‌లో వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయంలో జరిగిన సర్వేలో అంగన్‌వాడీ హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగిగా, నెల జీతం 12 వేలకు పైగా వస్తుందని తప్పుగా నమోదు చేశారని, దీనివల్ల ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలు రాకుండా పోతున్నాయని డైరెక్టర్ గారికి వివరించారు. హెల్పర్లుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందినవారు అధికంగా ఉన్నారన్నారు. అందులో ఒంటరి మహిళలు, వితంతువు మహిళలు ఉన్నారన్నారు. వారందరికీ సంక్షేమ పథకాలు రాకుండా పోతున్నాయన్నారు.వెంటనే తప్పుగా నమోదు చేసిన వివరాలను సరిచేయాలని కోరారు. స్పందించిన రాష్ట్ర డైరెక్టర్ ఎం శివ ప్రసాద్ సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చినట్లు జి వెంకటేశ్వర్లు తెలిపారు.

గ్రానైట్ అందజేస్తాం..

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డులోనిశ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుక నూతనంగా నిర్మించే అన్నప్రసాద భవనానికి మాజీమంత్రి శిద్ధా రాఘవరావు 2500 చదరపు అడుగుల, సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు విలువ చేసి గ్రానైట్ ను అందజేస్తానని తెలిపారు. అయ్యప్ప స్వామి సేవాసం సమితి సభ్యులు రాఘవరావుకు ధన్యవాదాలు తెలిపారు. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులు ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకష్ణారావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, అయ్యప్ప స్వామి సేవాసమితి సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పథకాల సాధించిన క్రీడాకారులను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అభినందిచారు. పట్టణ టిడిపి కార్యాలయంలో బుధవారం గత నెల 28 నుండి ఈనెల 1 వ తేదీ వరకు ఒడిశ్శాలోని రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జరిగిన 8 వ ఓపెన్ తైక్వాండో నేషనల్ ఛాంపియన్ షిప్ లో కందుకూరు నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు లో బాలికల విభాగంలో బి. లక్ష్మీ అక్షర , సి. లక్ష్మీ ప్రియ, బాలుర విభాగంలో ఏ.మన్విత్ రాజ్, జి. త్రినాథ్ బంగారు పతకాలు సాధించారు. టి. ఉత్తం ప్రేమ్ సాత్విక్ , పి. సాయి శ్రీ వాత్సవ్ రజత పథకం సాధించారు. సి. మోహిత్ కేసరి నందన్ (కాంస్య పథకం) లు సాధించిన క్రీడాకారులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఉన్నం వీరస్వామి, జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్కే అబ్దుల్ సలాం ఉన్నారు.

మాజీ ఎంఎల్‌ఎలు కలిసినవేళ..

ప్రజాశక్తి-కందుకూరు : ఇద్దరు మాజీ ఎంఎల్ఎలు కందుకూరు పట్టణం లోనిశ్రీ అంకమ్మ దేవాలయంలో కలిశారు. టిడిపి ఎంఎల్ఎ దివి శివరాం, మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం కలిసి మాట్లాడుకున్నారు. ఈ కలయిక యాదృచ్ఛికంగా జరిగిందో ముందుగా అనుకొని కలిశారో ఎవరికి తెలియదు.. కానీ కలిసి మాట్లాడుకున్నా విషయం బయటకు తెలియటంతో ప్రజలు చర్చించుకుం టున్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు శాసనసభ నియోజకవర్గంలో వైసజిపి అభ్యర్థిగా 2024 ఎన్నికలలో పోటీ చేసిన విషయం తెలిసింది. వెన్నుపోటు దినం జరపాలని వైసిపి పిలుపుమేరకు నిర్వహించేందుకు కందుకూరుకి వచ్చిన బుర్ర మధుసూదన్ యాదవ్ అంకమ్మ గుడిలో మాజీ శాసనసభ్యులు,టిడిపి నాయకులు దివి శివరాం కలిసి మాట్లాడుకోవడం హాట్ టాపిక్ గా మారింది.




వికలాంగులకు నేనున్నాను..

-100 ట్రైసెకిళ్లు అందజేత

-ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

వికలాంగుల కళ్లలో ఆనందం చూసేందుకు..తాను తోడుగా ఉన్నానని ఎవరూ అధైర్యపడొద్దనిఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. విపిఆర్ కన్వెక్షన్ సెంటర్‌లో బుధవారం దివ్యాంగులకు తోడుగా నిలిచేందుకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేశారు. అక్కడ ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంతో వికలాంగులు పడుతున్న అవస్థలను ప్రత్యక్షంగా చూసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 100 మంది వికలాంగులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గిరిధర్‌రెడ్డి తో కలిసి సైకిళ్ల అందజేశారు. సైకిళ్లు అందుకున్న వికలాంగులు చెమర్చిన కళ్లతో ఎంపి వేమిరెడ్డికి తమ కతజ్ఞతలు తెలిపారు. ఇన్నాళ్లు తమను పట్టిం చుకున్నవారు లేరని, తొలిసారి సొంత నిధులతో ఆదు కుంటున్న ఆయనకు పాదాభి వందనాలు చేశారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉండటం అందరి అదష్టమన్నారు. రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జడ్ శివప్రసాద్ , నేతలు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎల్‌సే రమణారెడ్డి, గుడి హరి రెడ్డి ఉన్నారు.



వైసిపి ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం'



ఆత్మకూరులో వినతిపత్రం అందజేస్తున్న విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

2014 ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసి, మళ్లీ 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు ఎన్నికల సమయంలో హామీలను అమలు చేయకుండా ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలకు గుర్తు చేసేందుకే ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని నియోజక వర్గ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో భారీస్థాయిలో నాయకులు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయంలో కార్యాలయ నిర్వహణాధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్కహామీని అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, వైసిపి రాష్ట్ర మున్సిపల్ విభాగ సెక్రటరీ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్. ఆదిశేషయ్య, పట్టణ కన్వీనర్ నాగులపాటి ప్రతాపరెడ్డి, పులి రమేష్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : రాష్ట్ర ప్రజలు మహిళలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్నాను సూపర్ సిక్స్ పథకాలు నమ్మి ఓటు వేస్తే పథకాలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచారని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ట్యాంక్ బండ్ వైఎస్‌ఆర్ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు 8 మండలాల నాయకులు కార్యకర్తలతో ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మామని మోసం చేసి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి రాష్ట్ర ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య అన్ని విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీ అహ్మద్, ఎంపిపి మూలె పద్మజా వినయ్ రెడ్డి, గురువారెడ్డి బాలకృష్ణారెడ్డి, చింతలరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, గడియాల్లి ఎస్సాని, రాజారెడ్డి, అశోక్, పెంచలయ్య, గద్దం హజరత్, గురవయ్య, మండలాల కన్వీనర్లు, మాజీ ఎంపిపిలు, సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : వైసిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కోవూరులో ప్రధాన రహదారిలో బుధవారం వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నల్ల చొక్కాలు ధరించి నల్ల జెండాలతో, వైసిపి జెండాలతో ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బజార్ సెంటర్ నుంచి ఆర్‌అండ్‌బి అతిథి గృహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. స్థానిక గాంధీ పార్కు సెంటర్ వద్ద ఆటో యూనియన్ నేతలు బాకీ చొక్కాలు ధరించి ప్రసన్నకుమార్‌రెడ్డికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. నియోజక వర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైసిపి ఆధ్వర్యంలో "బుధవారం వెన్నుపోటు దినం"గా నిరసన తెలియజేశారు. మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత బైక్ ర్యాలీ చేయాలనుకున్నారు. కానీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో పాదయాత్ర, ర్యాలీ చేశారు. వీరితోపాటు పోలీసులు భారీగా మోహరించారు. అనంతరం ఆర్.డి.ఒ. ఎన్.సన్నీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక హామీలు, సూపర్ సిక్స్‌లు, ఏవేవో వాగ్దానాలు చేసి, ప్రజలను మోసగించి, కూటమి పేరుతో అధికారంలోకి వచ్చి, హామీలు నెరవేర్చకుండా ఒట్టి మాటలు చెబుతున్నారన్నారు. అదేమంటే ఆర్థిక పరిస్థితి బాగులేదని, వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేసిందని మాయ మాటలు చెబుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, షాహుల్ హమీద్, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, కనపర్తి రాజశేఖర్, పందిటి కామరాజు, పరుసు మాల్యాద్రి, జంపాని రాఘవులు, చెన్ను ప్రసాద్ రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, నాగేశ్వరమ్మ, వెంగళశెట్టి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

మద్యంమత్తులో విచారణకు హాజరైన హౌసింగ్ ఏఈ

ప్రజాశక్తి- సీతారామపురం

సీతారాంపురం మండలంలోని హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న కరీముల్లా మంగళవారం ప్రభుత్వానికి సంబంధించిన సిమెంట్‌ను అక్రమంగా ప్రయివేటు వ్యక్తులకు తరలిస్తుండడంతో ఉన్నత అధికారులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో తరలిస్తున్న సిమెంట్ ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. తదనంతరం బుధవారం అధికారులు మండల కేంద్రంలో విచారణ చేపట్టగా ఆ విచారణకు ఏఈ కరీముల్లా మద్యం సేవించి రావడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. విచారణకు సహకరించని ఏఈపై ఈ అసహనం వ్యక్తం చేశారు. ఏఈని వివరణ కోరగా ఇవన్నీ తమకు సర్వసాధారణమే అని చెప్పడం విడ్డూరం. ఈ నివేదిక సంబంధిత అధికారులకు పంపుతామని అధికారులు తెలిపారు. బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉన్న ఒక ఏఈ ఈ విధంగా మద్యం సేవించి విచారణకు హాజరవడం చర్చనీయాంశంగా మారింది.

రామిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం ఆయన నివాసం వద్ద ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో 62 మంది నాయకులు కార్యకర్తలు, అభిమానులు రక్త దానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

రైతులకు అవగాహన



ప్రజాశక్తి-వరికుంటపాడు : ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో జి.కొండారెడ్డిపల్లి గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్‌కు అనువైన పంటరకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.లోకేష్ బాబు పలు ప్రభుత్వ పథకాల గురించి వివరించడంతో పాటు కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు, యువత సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అలాగే వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాలను అనుసరించి ఎరువులను వినియోగించాలని, మొక్కలు పోషకాలను సంగ్రహించే శక్తిని పెంపొందించడం కోసం ద్రవరూప జీవన ఎరువులను వాడుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ పరిశోధన స్థానం, నెల్లూరు సీనియర్ శాస్త్రవేత్త సి.హెచ్. శ్రీ లక్ష్మి ఎడగారు, రబీ సీజన్ వేసుకునే అనువైన రకాల గురించి తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి చక్రపాణి మాట్లాడుతూ రైతులు కచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, వాటికి అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని తెలిపారు. వరికుంటపాడు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులతో పాటు మినుము, కంది, జొన్న, కొర్ర విత్తనాలు 100శాతం సబ్సిడీపై రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హరినాధ్, ఆదిత్య, శ్రీకాంత్, పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : మండల పరిధిలోని క్రిష్ణంపల్లి గ్రామములో కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర ప్రధాన పరిశోధక శాస్త్రవేత్త డాక్టర్ వినీత భూసార పరీక్షలు, కొత్తరకం వంగడాలు, ఎరువుల యాజమాన్యం, పచ్చిరొట్ట విత్తనాల ఉపయోగాలను రైతులకు వివరించారు. రైతులు ముఖ్యంగా పంటలు వేసే భూములల్లో భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాల ఆధారంగా వ్యవసాయాధికారుల సూచనలతో మాత్రమే ఎరువులు వాడాలని సూచనలు చేశారు. అనంతరం వివిధ పంటలలో వచ్చే కలుపు నివారణ చర్యలు వివరించినారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం హరినాథ్ మత్స్య పెంపకం గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.రాజశేఖర్ రెడ్డి, వివిఎస్ షేక్.ఆసిఫ్, సి.హెచ్.పూజిత, ఆర్.స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు : తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంపై గ్రామ రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులతో పాటు తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అనంతరం విఆర్‌ఒల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ రాంచర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ తదితరులున్నారు.

సంక్షేమం, అభివృద్ధికే కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-కోవూరు : ఆంధ్రప్రదేశ్‌లో నరకాసుర పాలన అంతమై నేటికి సంవత్సర కాలం పూర్తయిందని ప్రజలు ఈ సంవత్సర కాలంలో సంతోషంగా ఉన్నారని కూటమి నేతలు పేర్కొన్నారు. కోవూరులోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా కార్యాలయం ముందు రంగవల్లులు దిద్ది ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు చప్పిడి శ్రీనివాసరెడ్డి, ఇంత మల్లారెడ్డి, పోలిరెడ్డి సుబ్బారావు, ఎలి కోఆర్డినేటర్ శివప్రసాద్, నేతలు అల్లాఫ్, పవన్ కుమార్ సాయి, దిలీప్ కుమార్, సోలం బాబు, మాధవరావు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో మే 28వ తేదీ నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించామని లైబ్రేరియన్ ఒ.శ్రీనివాసరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయంలోని వివిధ రకాల పుస్తకాలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలను పరిచయం చేసి, తద్వారా వారిలో పుస్తక పఠనాభిలాషను పెంపొందించారు. ఈ శిబిరాల్లో పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా వారికి పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్ తదితర కార్యక్రమాలను కూడా నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన నాణేల సేకరణ కర్త ఎం.డి.వాయిజ్, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లైబ్రేరియన్ శ్రీనివాసరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకువచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కావలి తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, ఆద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ మాసపు పౌష్టిక ఆహారం, మందుల దాత తానికొండ శ్రీనివాసరావును తహశీల్దార్ అభినందించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్, కె.హరినారప రెడ్డి, తలసేమియా కేంద్రం వైద్యులు డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ రమ్య, రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో సందడి

ప్రజాశక్తి-కావలి : రాక్షస పాలన పోయి ఏడాది గడిచిన సందర్భంగా జనసేనాధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి, ఏడాది గడిచిన సందర్భంగా కావలి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో రంగవల్లులతో అందంగా తీర్చిదిద్ది, ఆడపడుచులతో, గొబ్బెమ్మల పాటలతో, పండగ చేసుకున్నారు. కార్యక్రమలో జనసేన వీర మహిళలు కవిత, హెలెన్, సాహితీ తదితరులు, నాయకులు పొబ్బ సాయి, బాలు, ఆలా శ్రీనాథ్, నాని, కృష్ణయ్య, నాగార్జున, పాలడుగు వెంకటేశ్వర రావు (పెద్దబ్బాయి), శ్రీను, రవి, డాక్టర్ తేజ, బాబు, విజయ్, గిరి, ప్రకాష్, రాగేష్ , మస్తాన్, శివ, బాలు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా విత్తనాలు

ప్రజాశక్తి-సీతారాంపురం : సీతారాంపురం మండల రైతులకు సబ్సిడీ కింద పచ్చిరొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఎఒ పి.చెన్నారెడ్డి బుధవారం పత్రిక ముఖంగా తెలియజేశారు. మండలానికి మొదటి విడతలో 32 క్వింటాల జనములు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక కేజీ జనుములు రూ.55కు ఇస్తున్నట్లు వెల్లడించారు. కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకంతో ఆధార్ కార్డుతో రైతుకేంద్రాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదానం

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్‌ఎగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు ఆధ్వర్యంలో దగుమాటి అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ యువ నాయకులు కొర్రపాటి రవి, అద్దంకి హరీష్ ఆధ్వర్యంలో వట్టిగుంట సుధీర్, బోగిరెడ్డి భానుప్రకాష్, సయ్యద్ ఫిరోజ్, తదితరులు రక్తదానం చేశారు.

ట్రాన్స్‌ఫారం ఏర్పాటు

ప్రజాశక్తి బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలో బుధవారం నూతన ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేసినట్లు ఎలక్ట్రికల్ ఏఈ జడరాయ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామస్వామిపాలెం గ్రామంలో ప్రజల్లో ఓల్టేజ్ ఇబ్బంది పడుతున్నారని మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి తెలపడంతో ఆయన ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడి 100 కె.వి. నూతన ఎలక్ట్రికల్ ట్రాన్స్ శాంక్షన్ చేశారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలకా జయరాం, ఎలక్ట్రికల్ లైన్‌మెన్ రమేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు కిషోర్, శ్రీధర్, శివ కోటయ్య లైన్మెన్ బ్రహ్మయ్య, ఏలియా, తదితరులు ఉన్నారు.

నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండలం, నర్రవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానంలో వివిధ అభివృద్ధి నిర్మాణాలలో భాగంగా ఆలయ అభివృద్ధి, మహాప్రాకారం నిర్మాణం కోసం దేవదాయ ధర్మదాయ శాఖ, గొల్లపూడి, విజయవాడ కార్యాలయం నుండి సాంకేతిక శాఖకు చెందిన అధికారులు, సహాయ స్థపతులు దేవస్థానంలో ప్రస్తుతం ఉన్న నిర్మాణాలను, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో జివిర్ శేఖర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కె.గంగయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, యం.నాగేశ్వరరావు నెహ్రూ డిప్యూటీ స్థపతి, సి.హెచ్. శ్రీనివాసరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బి.రవి టెక్నికల్ ఆఫీసర్, ఏ.మురళి మోహన్ అసిస్టెంట్ ఇంజనీరు, పి.సురేంద్ర అసిస్టెంట్ స్థపతి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఉషశ్రీ ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా నేతలు

ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని చౌకచర్ల గ్రామం గిరిజన కాలనీలో బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నూతన కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. ఈ కమిటీని ఉద్దేశించి మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.శివకుమారి, షేక్.మమస్తాన్‌బీ మాట్లాడుతూ చౌకచర్ల గ్రామం గిరిజన కాలనీలోని గిరిజనులు రోజువారి వ్యవసాయ పనులకు వెళ్లి కుటుంబాలు పోషించుకునేవారు ఉన్నారని పేద గిరిజనులు అని వారికి ప్రతి కుటుంబానికి 35 కేజీలు బియ్యం ఇవ్వాలన్నారు. పింఛన్లకు అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వాలని అదేవిధంగా చదువుకున్న మహిళలు కుటుంబాలు చూసుకుంటూ బయటకు వెళ్లి ఉద్యోగాలు చేసే అవకాశం లేనందున వారికి పొదుపు గ్రూపుల మహిళలకు స్థానికంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక స్వాలంబన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా గతంలో ఎలాగైతే రేషన్ సరుకులను ఇండ్ల వద్దకు వచ్చి ఇస్తున్నారు అదే విధంగా రేషన్ సరుకులు ఇవ్వాలన్నారు. రేషన్ షాపుల ద్వారా సరుకులు తెచ్చుకోవాలంటే షాపులు దూరంగా ఉన్నందు వల్ల బియ్యం బస్తాలను మొసుకోని రావడానికి ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. కావున అధికారులు స్పందించి ఈ పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. చౌక చర్ల గిరిజన కాలనీ స్థానిక కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా కొమరగిరి విమల, యాదగిరి స్నేహ, యాటగిరి ఉష, తలపల సుస్మిత, కమిటీ గౌరవాధ్యక్షులుగా మాజీ సర్పంచి యాటగిరి. మస్తానమ్మను ఎన్నుకున్నారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, మహిళలు, పసుపులేటి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా ఆటంకాలు..

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన వెన్నుపోటు దినం కార్యక్రమంకు ఉదయగిరి నియోజకవర్గ కేంద్రంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిర్వహిస్తున్న వెన్నుపోటు దినోత్సవ ర్యాలీలో అడుగడుగున ఆటంకాలు ఎదురయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం ప్రారంభమైన వెన్నుపోటు దినం కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి తలపెట్టే కార్యక్రమం విజయవంతం చేయకుండా ఉండేందుకు మొదటగా మైక్ పెర్మిషన్ లేదని పోలీసులు నిక్కచ్చిగా తేల్చి చెప్పారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ర్యాలీ తరలి సమయంలో ప్రోత్సాహం కోసం టపాసులను పేలుస్తుండగా పోలీసులు అడ్డుకొని టపాసులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే ట్యాంకు బండి మీదగా ర్యాలీ వెళుతుండగా ప్రచార రథంలో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు వినిపించడంతో ప్రచార రథాన్ని కూడా పోలీస్ స్టేషన్‌కు తరలించాలని పోలీసులు అడ్డుకొని ప్రచార రథాన్ని స్టేషన్‌కు తరలించారు. బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్న భారీ ర్యాలీ ప్రసంగించడానికి ప్రచార రథం లేకపోవడంతో నాయకులు పోలీసులను జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం చేసిన మోసాలను వివరించి చెప్పేందుకు అనుమతి ఇవ్వకపోవడం బాధాకరమని బహిరంగ ప్రజలకు చెప్పేదాకా కదిలే పరిస్థితి లేదని తేల్చి చెప్పడంతో ప్రచార రథాన్ని పిలిపించి ప్రసంగాన్ని ప్రారంభించారు. అనంతరం పలు మండలాల నాయకులు అడుగడుగున పోలీసుల నిర్బంధాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీ అహ్మద్, ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, గురువారెడ్డి బాలకృష్ణారెడ్డి, 8 మండలాల కన్వీనర్లు మాజీ ఎంపిపిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కౌలురైతులకు రూ.20వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుకీభవ 20 వేల రూపాయలను ప్రతి కౌలురైతుకు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ కౌలు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ నిర్మలానందబాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడా కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం చేసిన చట్టాన్నే అమలు చేస్తున్నారన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అన్నదాత సుకీభవ ద్వారా నిధులు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదన్నారు. ఈ సంవత్సరం ధాన్యం, మిర్చి, పొగాకు, కందులు, మినుములు ఇలా అన్ని పంటల్లో ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని అన్నదాత సుకీభవ రూ.20వేలను కోలు రైతులకు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో నేతలు గండవరపు బుజ్జయ్య, దుర్గాప్రసాద్, షేక్ అహ్మద్, ఎం.సుబ్బారావు, పెద్దబ్బయ్య, గోవర్ధన్, సురేష్ ఉన్నారు.

ఎక్కువ మాట్లాడొద్దు..

- వైసిపి నాయకులకు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి వార్నింగ్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వెన్నుపోటు దినాలంటూ వైసిపి అధిష్టానం ఇచ్చిన కాగితంలో ఉన్న వరకే మాట్లాడాలని ఎక్కువగా మాట్లాడకుండా ఇళ్లకు వెళ్లాలని వైసిపి నాయకులను ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హెచ్చరించారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలో 7, 8, 9వ వార్డులలో ఆమె బుధవారం పర్యటించారు. ఇక్కడి సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారాల కొరకు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నాయకులు ఆ పార్టీ నాయకుడికి వెన్నుపోటు పొడిచారా.. లేదా.. ప్రజలకు వెన్నుపోటు పొడిచారా.. అనేది వారే తేల్చుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగర పంచాయతీ పరిధిలోని కట్టుబడి పాలెంలో ఉన్న జగనన్న కాలనీలో 700మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు కాగా అందులో అసలు లబ్ధిదారులు ఎవరో లబ్ధిదారులకే తెలియడం లేదన్నారు. జగనన్న కాలనీలో జరిగిన అవినీతిని త్వరలోనే వెలికితీస్తానన్నారు. జగనన్న కాలనీపేరుతో వైసిపి నాయకులు స్థలాలను అమ్ముకొని ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. నగర పంచాయతీలో సమగ్రంగా అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని ఆమె తెలిపారు. అవినీతి అక్రమాలకు చోటు ఇవ్వని పరిపాలనే తమ లక్ష్యమన్నారు. గత ఎన్నికలలో తమకు అత్యధిక మెజారిటీ అందించిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. నియోజకవర్గంలోని పెన్షన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేలను అందించడమే కాకుండా అనారోగ్య బాధితులకు సుమారు రూ.3కోట్ల నిధులను సిఎంఆర్‌ఎఫ్ ద్వారా అందజేశామన్నారు. తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు 12వ తేదీ నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి కొనసాగించడంపై ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, టిడిపి నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి, బత్తల హరికృష్ణ, ఎం.వి.శేషయ్య, ఇప్పగుంట సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వార్డుల్లో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి

ఏడాది పాలనే వైసిపికి సమాధానం

ప్రజాశక్తి-నెల్లూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందని కోవూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని విపిఆర్ నివాసంలో ఏడాదిపాలన విజయవంతంపై సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన అంశాలను వివరిం చారు. 2024లో జెండా మోసిన నాయకులు, కార్యకర్తల వల్లే ఘన విజయం సాధించామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సిఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. ఇటీవల మహానాడును ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం పార్టీ బలోపేతానికి నిదర్శనమ న్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వైసిపి నాయకుల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తొలి ఏడాది కాలంలోనే 70శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం తమదని వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని మండిపడ్డారు. ఈ ఏడాది కాలంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు లక్ష కోట్ల విలువైన బిపిసెల్ కంపెనీని తీసుకువచ్చారని వివరించారు. ఇక విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరులో 200 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్లు అందించామన్నారు. చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తున్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే అయ్యిందని, ఇంకా నాలుగేళ్ల పాలన ఉందన్నారు. రాబోయే రోజుల్లో సిఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సహకారంతో, లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయన్నారు.



సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో హసనాపురం గ్రామ పంచాయతీలోని మజార గ్రామం జువ్వలగుంటపల్లిలో పొలాలలో పేకాట ఆడుతున్న ఆరుగురిని చాకచక్యంగా పట్టుకున్నారు. వారి దగ్గర 1,60,890 రూపాయలు నగదును,5 సెల్ ఫోన్లు, ఒక బైక్ ను పట్టుకొని సీజ్ చేశారు. ఈ రైట్స్‌లో ఎ.ఎస్.ఐ. భాస్కర్ రెడ్డి, పీస్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్‌షాపు ప్రారంభం

ప్రజాశక్తి-జలదంకి : తన స్వగ్రామమైన అన్నవరం షాప్ నెంబర్ 8ను ఉదయగిరి నియోజకవర్గం టిడిపి రైతుసంఘం అధ్యక్షులు, సిబిఆర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. గత కొంతకాలంగా ఈ షాపును రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటింస్తుండడంతో ప్రజలకు ఇబ్బందిగా తయారైంది. ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ దృష్టికి పూనూరు తీసుకెళ్లారు. ఎందుకు స్పందించిన ఎంఎల్‌ఎ ఈ షాప్‌నకు డీలర్‌ను నియమించాలని రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హతలను పరిశీలించిన అధికారులు అన్నవరం గ్రామం టిడిపి యువ నాయకులు వింత చైతన్య కుమార్ రెడ్డి సతీమణి కోట మాధురికి బాధ్యతలను అప్పజెబుతూ డీలర్‌గా ఉత్తర్వులను అందజేశారు. ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా సరుకులు అందజేయాలని పూనూరు డీలర్ కోటమాధురికి పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు వేమిరెడ్డి మాలకొండారెడ్డి, కంచి కృష్ణారెడ్డి, వింత చైతన్య రెడ్డి, పూనూరు మహేంద్ర రెడ్డి, ముచ్చల మధు రెడ్డి, పూనూరు చంద్రారెడ్డి, పూనూరు కృష్ణారెడ్డి, ఇనుకొల్లు శివకోటయ్య, పసల సీనయ్య, మీరా సాహెబ్, మన్నేపల్లి తిరుమల, ఉడత నరేష్, బెజవాడ సుబ్బారాయుడు, చొప్పరా శ్రీనివాసులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై పొంగూరు కండ్రిక నందవరం మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. నెల్లూరు నుండి ప్రొద్దటూరుకు పామాయిల్ లోడుతో వెళున్న ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. యాష్ పౌడర్‌తో వెళ్తున్న ట్యాంకర్ ప్రమాదం జరిగిన ప్రాంతంలో డ్రైవర్ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి చూడడానికి వెళ్లగా మరో లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆయిల్ ట్యాంకర్‌ను తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సంఘటన సమాచారంను తెలుసుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు, ఎస్ఐ శ్రీనివాసరావు హుటాహుటిన ప్రమాదస్థలానికి వెళ్లి ఆయిల్ ట్యాంకర్‌లో చిక్కుకున్న డ్రైవర్, క్లీనర్‌కు తీవ్ర గాయాలు కాగా వారిని సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంటల్లో ఉన్న లారీని కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. లారీలో ఉన్న డ్రైవర్ ప్రమాదం నుండి బయటపడ్డారు.

గుడుపల్లి కాలువ కల్వర్టుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నగర పంచాయతీ పరిధిలోని 6వవార్డులో గుడిపల్లి కాలువ కల్వర్టుకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 6వ వార్డులో గుడిపల్లి కాలువ కల్వర్టు పూర్తిస్థాయిలో పడిపోగా చైర్ పర్సన్ అవార్డు కౌన్సిలర్ రహమత్ తో కలిసి ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆమె ఎంపి నిధుల ద్వారా రూ.4 లక్షల 40 వేలు మంజూరు చేయగా బుధవారం నాయకులతో కలిసి నూతన కల్వర్టుకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, 6వ వార్డు కౌన్సిలర్ రహమత్, పలువురు కౌన్సిలర్లు, మోర్ల మురళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.